మెరుగైన వైద్యసేవలందించాలి

తిమ్మాపూర్‌లో పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- ప్రజల సౌకర్యార్థమే పల్లె దవాఖానలు
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్, వర్షకొండ గ్రామాల్లో పల్లె దవాఖానలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, మే 28: ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల వైద్యులకు సూచించారు. మండలంలోని తిమ్మాపూర్, వర్షకొండ గ్రామాల్లో నిర్మించిన పల్లె దవాఖానలను బుధవారం ఆయన జిల్లా వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతోనే గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పల్లె దవాఖానాల్లో అన్ని రకాల పరీక్షలు చేయడంతో పాటు మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మహిళలు అనేక కష్టాలు పడ్డారని, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్నారన్నారు. ప్రభుత్వ దవాఖానలో మహిళలు ప్రసవం అయితే కేసీఆర్ కిట్, 108, 102 అంబులెన్స్ సౌకర్యం, ఇతర అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన సుమారు 150 పరీక్షలు ఉచితంగా చేసేవారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్ అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం, రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించారన్నారు. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతి రైతు పండించిన చివరి గింజా వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు లేనిపోని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్, ఉపవైద్యాధికారి శ్రీనివాస్, మండల వైద్యాధికారి అనిల్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ మాధవి, నాయకులు నోముల లక్ష్మారెడ్డి, దశరథ్‌రెడ్డి, జాజాల జగన్‌రావు, మారు సాయిరెడ్డి, తుక్కారాం, చిన్న రాజన్న, గుంటి దేవయ్య, నేమూరి సత్యనారాయణ, జేడీ సుమన్, తీగల రవీందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ఆరెల్ల రాజగౌడ్, లక్పతిరెడ్డి, కట్ట ఆంజనేయులు, సున్నం సత్యం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: వేదికపై గురువులతో బండలింగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

మెట్‌పల్లి: వేదికపై గురువులతో కథలాపూర్ పాఠశాల విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

మెట్‌పల్లి, మే 28: కథలాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2014-15 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోటి చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువులను శాలువాలతో సన్మానించారు. ఆడుతూ పాడుతూ ఆనందోత్సహాల మధ్య గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు భూమయ్య, రవికుమార్, ప్రణయ్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, మే 28: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ జడ్పీఉన్నత పాఠశాల 2000-01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వెల్లుల్ల శివారులోని కేఎన్ రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా తమచిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీనివాసమూర్తి, కాళిదాసు, ఆనంద్, విజయలక్ష్మి, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న జీపీ కార్మికులు

జగిత్యాల,మే 28: గ్రామ పంచాయతీ కార్మికుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలను కొనసాగించాలని కోరుతూ డీపీవోకు గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంప్ యార్డులు, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులకు 5-6 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు న్యాతరి మల్లమ్మ, పెడపురం రాజయ్య, గుడిసె దేవయ్య, కనికరపు సత్తయ్య, సురుగు రాజయ్య, రాజేందర్ పాల్గొన్నారు.



లబ్ధిదారుకు ఇల్లు మంజూరు పత్రం అందజేస్తున్న విప్ ఆదిశ్రీనివాస్

ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

మేడిపల్లి, మే 28: మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో బుధవారం 282 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సత్యప్రసాద్ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల వరకు ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జీవాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఎంపీడీవోలు పద్మజ, నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్, వైస్ చైర్మన్ మిట్టపెల్లి రాజరెడ్డి, కాంగ్రెస్ మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

లాభసాటి యూనిట్లు ఎంచుకునేలా చూడాలి

జగిత్యాల, మే 28: రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులు లాభసాటి వ్యాపార యూనిట్లు ఎంచుకునేలా చూడాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై బుధవారం ఆయన రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యువ వికాసం పథకం కింద వచ్చే ఆర్థిక సాయంతో యువత వ్యాపారం చేసి ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇల్లు కట్టించడమే లక్ష్యం

లబ్ధిదారుకు ఇల్లు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యం, కలెక్టర్ సత్యప్రసాద్

- 80 శాతం పంట రుణమాఫీ చేసినం
- మా కాంగ్రెస్ నాయకులే కాలేదని అంటున్నరు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, మే 28: నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి 436 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటి వరకు 80 శాతం పంట రుణమాఫీ చేసినట్లు చెప్పారు. మా కాంగ్రెస్ నాయకులే రుణమాఫీ కాలేదని చెప్పడం బాధాకరమన్నారు. సన్నవడ్లు పండించిన ప్రతి ఒక్కరికీ బోనస్ ఇచ్చినట్లు చెప్పారు. కొడిమ్యాల మండలంలో సుమారు 5 వేల మందికి రూ. 41 కోట్ల రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇండ్లు మంజూరైన వారు నిర్మించుకోవాలన్నారు. ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఎంపీడీవో స్వరూప, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ కరుణాకర్, సూపరింటెండెంట్ సురేందర్, సురేశ్ పాల్గొన్నారు.

ఆటో చోరీ

జగిత్యాల కలెక్టరేట్, మే 28: జగిత్యాల కోర్టు ఆవరణలోంచి ఆటోను చోరీ చేసిన దొంగను అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ వేణుగోపాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం బుట్టాపూర్‌కు చెందిన మగ్గిడి కృష్ణ తన ఆటో (ఏపీ 01 టీఏ0114)లో ఈ నెల 26న జగిత్యాల పట్టణానికి వచ్చాడడు. సాయంత్రం ఆటోను జగిత్యాల కోర్టు ఆవరణలో పార్క్ చేశాడు. ఆటో కనిపించకపోవడంతో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. జగిత్యాల టౌన్ ఎస్ఐ గీత సిబ్బందితో బుధవారం పట్టణంలోని గాంధీ నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఓ వ్యక్తి ఆటోలో అనుమానాస్పదంగా కనిపించడంతో ఆటోను ఆపి తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఆటో నడుపుతున్న వ్యక్తి నిజామాబాద్ పట్టణానికి చెందిన జిలకర ప్రసాద్‌గా గుర్తించారు. అదుపులోకి తీసుకొని విచారించగా, కోర్టు ఆవరణలోంచి ఆటోను ఎత్తుకెళ్లినట్లు అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఆటో స్వాధీనం చేసుకొని, ప్రసాద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

గోవధను నిషేధించాలి

ధర్మపురి, మే 28: ధర్మపురిలో గోవధను పూర్తిగా నిషేధించాలని విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు అల్లం దుర్గాప్రసాద్, కస్తూరి రాజన్న, మ్యాన పూర్ణచందర్, ముత్యపు రమేశ్, వైకుంఠం, రవి, సురేశ్, రాజేశ్, సత్యనారాయణ తదితరులున్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు



ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

సారంగాపూర్, మే 28: అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి, కందెనకుంట, చర్లపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి, కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు అధైర్యపడొద్దని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, నాయకులు నారపాక రమేశ్, రిక్కల ప్రభాకర్, సుశిన్, నరేందర్, శీలం రమేశ్, రామచంద్రం, రవి, హరీశ్, భీమయ్య, హరి నాయక్, సంతోష్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, బీర్‌పూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన గడప సుజాత జగిత్యాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసి మొక్క అందజేశారు.

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

జగిత్యాల, మే 28: ప్లాస్టిక్ వాడకాన్ని నిజజీవితంలో తగ్గిస్తే కాన్సర్ రాదని, క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నివారించడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో ఐఎంఏ జగిత్యాల, కిమ్స్ దవాఖాన (సికింద్రాబాద్), కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తొలి దశలోనే వ్యాధి లక్షణాలను గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ వజ్రాల గంగాధర్, డాక్టర్ మధు, డాక్టర్ శ్రవణ్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, డాక్టర్ బాను, వైద్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

కోరుట్ల రూరల్, మే 28: మండలంలోని జోగన్‌పల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని పలు వార్డుల్లో మురుగు కాలువలను శుభ్రపరిచి, పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంప్ యార్డుకు తరలించారు. గ్రామస్తులు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Jupelly Swarnalatha W/o Tirupathi Rao H.No. 1-95/1, R/o Venugopalpur, Katkur, Thangallapaly mandal, Rajanna Siricilla Dist. Jupelly Swarnalatha @ Kasuganti Swarnalatha both names are me.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడికి పరామర్శ

హరిచరణ్‌రావును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు, తదితరులు

మేడిపల్లి, మే 28: భీమారం మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు తండ్రి సురేందర్‌రావు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, హరిచరణ్‌రావును బుధవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు, ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ అధ్యక్షురాలు తుల ఉమ, రిటైర్డ్ సీసీఎఫ్ (ఫారెస్ట్ అధికారి) సీహెచ్ మురళీధర్‌రావు, మాజీ జడ్పీటీసీలు కుందారపు జలంధర్, నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, మాజీ ఎంపీపీ దొనకంటి రాజరత్నాకర్‌రావు, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ కాచర్ల సురేశ్, మాజీ ఎంపీటీసీలు మకిలి దాస్, చెన్నమనేని రమ్య, అజీత్‌రావు, పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, ఆదిరెడ్డి పరామర్శించారు.

ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల టౌన్, మే 28: జిల్లా కేంద్రంలోని శ్రీసూర్య ధన్వంతరి ఆలయానికి వెళ్లే భక్తుల కోసం 200 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు ఆలయ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, అధ్యక్షుడు పాల్తెపు శంకర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ గుడిసె వెంకట్రాజం, ప్రధాన కార్యదర్శి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

జగిత్యాల రూరల్, మే 28: జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బందెల పవిత్ర (31) అనారోగ్య కారణాలతో ఈనెల 23న ఇంట్లో గడ్డి మందు తాగింది. కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. పవిత్ర భర్త రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

రాయికల్, మే 28: రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సిరిపురం శ్రీహరి (47) అప్పుల బాధ తాళ లేక బుధవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీహరి చేసిన అప్పులు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురై ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొనఊపిరితో ఉన్న శ్రీహరిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీహరి భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి

జగిత్యాల టౌన్, మే 28: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, చిట్ల గంగాధర్, అక్కినపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, అనపురం శ్రీధర్, నారేందుల శ్రీనివాస్, దొండపాటి జనార్దన్‌రెడ్డి, బండి సత్యనారాయణ, గండ్ర ప్రవీణ్‌రావు, వడ్ల రాజేందర్, కొత్తకొండ బాలయ్య, బొందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డల్లాస్‌లో మాజీ మంత్రికి ఘన స్వాగతం

మాజీ మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎన్నారైలు

ధర్మపురి, మే 28: అమెరికాలోని డల్లాస్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అక్కడి బీఆర్ఎస్ శ్రేణులు, ఎన్నారైలు ఘన స్వాగతం పలికారు. జూన్ ఒకటిన డల్లాస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు నిర్వహించనుండగా బుధవారం డల్లాస్‌కు చేరిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలుకగా, వారికి మాజీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి వెంట రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

కేబుల్, ఇంటర్‌నెట్ ఆపరేటర్లతో సమావేశం

జగిత్యాల/ధర్మపురి, మే 28: జిల్లా కేంద్రంలోని కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్‌నెట్ సేవలందించే వారితో విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియా నాయక్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోల్స్ అద్దె, ఓవర్ హెడ్ కేబుళ్ల నిర్వహణ, క్రమబద్ధీకరణ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జగిత్యాల టౌన్, సబ్ డివిజన్ ఏఈలు, ఏడీఈ, డీఈ, జగిత్యాల టౌన్, సబ్ డివిజన్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. అలాగే, దర్మపురి సబ్‌స్టేషన్‌లో ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్, ఎండపెల్లి మండలాల కేబుల్ ఆపరేటర్లతో విద్యుత్ శాఖ డీఈ రాజిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడీఈ సింధూశర్మ, కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ధర్మపురి: కేబుల్ ఆపరేటర్లతో మాట్లాడుతున్న విద్యుత్ డీఈ

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

రాయికల్, మే 28: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్‌లోని గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయికల్ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎమ్మార్వో గణేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హనుమాండ్లు, నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్రావు, అచ్యుతరావు, గన్నె రాజిరెడ్డి, అనుపురం శ్రీనివాస్, పడిగల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

మల్యాల, మే 28: రాంపూర్ గ్రామంలో బుదవారం 'రైతుల చెంతకే వ్యవసాయ శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. పొలాస శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు హాజరై పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రజినీకాంత్, సాయినాథ్, మండల పశువైద్యాధికారి రాజ్‌కుమార్, వ్యవసాయాధికారి చంద్రదీపక్, ఏఈవోలు కారుణ్యకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, లోహియా ఎడిబుల్ కంపెనీ ప్రతినిధి అనిల్, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

కొడిమ్యాల/కోరుట్ల రూరల్, మే 28: కొడిమ్యాల తహసీల్దార్‌గా మందలోజు కిరణ్‌కుమార్, కోరుట్ల తహసీల్దార్‌గా కృష్ణచైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా, తహసీల్దార్లకు నాయబ్ తహసీల్దార్లు, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్, మే 28: మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ పథకం కింద మంజూరైన రూ.12 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాలనీ వాసులకు ఎమ్మెల్